# నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

సోమవారం 25 డిసెంబర్ 2023 | MONDAY, DECEMBER 25, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 8









మెదక్ చర్చిలో అలంకరించిన క్రిస్మస్ ట్రీ

# మెతుకుసీమకు విశ్వఖ్యాతి

## మహాద్భుత కట్టడం.. మెదక్ సీఎస్‌ఐ చర్చి

- కరుణామయుడి మందిరం.. కళాత్మకం
- 173 అడుగుల ఎత్తులో నిర్మాణం
- ఒకేసారి 5000 మంది ప్రార్థనలు చేసే అవకాశం
- అద్దాల కిటికీల్లో క్రీస్తు జన్మ వృత్తాంతం
- చరిత్రమెచ్చిన శిల్పి సాలీస్‌బరి
- శిల్పకళ తో ఉట్టిపడుతున్న మెదక్ మహాదేవాలయం

6

**శాంతి, ప్రేమ, అహింస, పరోపకారం,** సోదరాభావాన్ని సందేశంగా అందించే పవిత్ర స్థలం. అవనిపై అవతరించిన కరుణామయుడిని ఆరాధించే ప్రార్థనా మందిరం. ప్రశాంతతకు నిలయం.. కరువు కాలంలో అన్నార్థులను ఆదుకున్న అమృతహస్తం.. నిరుపమాన సేవలకు నిలువెత్తు నిదర్శనం.. విదేశీ నైపుణ్యం, కళాత్మక నిర్మాణ కౌశలంతో కనువిందు చేసే అత్యద్భుత కట్టడం.. ఎల్లలు దాటి సందర్శకులను ఆకర్షిస్తూ పర్యాటక కేంద్రంగా దినదిన ప్రవర్ధమానమవుతున్న ప్రముఖ పర్యాటక కేంద్రం. అతి సుందర మందిరంగా.. ఆసియా ఖండంలో రెండో అతిపెద్ద చర్చిగా.. రెండో వాటికన్‌గా పేరుగాంచిన మెదక్ కెథడ్రల్ చర్చి, నిర్మించి 100 వసంతాలైనా ఇప్పటికీ చెక్కుచెదరని అందాలతో సుందర మందిరంగా అలరారుతున్నది. మెతుకుసీమకు తలమానికంగా భాసిల్లుతున్నది. క్రిస్మస్ పండుగకు అందంగా ముస్తాబైంది. నేటి నుంచి మూడురోజుల పాటు మెదక్ చర్చిలో జాతర కొనసాగనున్నది. 99వ క్రిస్మస్ వేడుకల సందర్భంగా 535 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

– మెదక్, (నమస్తే తెలంగాణ)/మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 24



## మెదక్ చర్చిలో 99వ క్రిస్మస్ వేడుకలు

- మూడురోజుల పాటు జాతర.. లక్షలాదిగా రానున్న భక్తులు
- 535 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు
- కమాండ్ కంట్రోల్ నుంచి సీసీ కెమెరాల ద్వారా జాతర పర్యవేక్షణ.. డ్రోన్‌తో నిఘా

## ఇన్‌చార్జి మంత్రిగా కొండా సురేఖ



మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 24: ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా కొండా సురేఖను నియమిస్తూ ఆదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు జరిగే ప్రజా పాలన కార్యక్రమాన్ని ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ పర్యవేక్షిస్తారు. సోమవారం మెదక్ సీఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ సంబురాల్లో ఆమె పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. అనంతరం చర్చి ఆవరణలో చర్చి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ కట్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాకు చెందిన మంత్రి దామోదర రాజనర్సింహను మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియమించారు. బీఆర్‌ఎస్ హయాంలో మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తలసాని శ్రీనివాస్ యాదవ్ కొనసాగారు.

- మెదక్ జిల్లాలో ఘనపూర్ ప్రాజెక్టు ఆధునీకరణ
- హల్దీ, కూడవెల్లి వాగులపై రూ.కోట్లతో చెక్‌డ్యామ్‌ల నిర్మాణం
- రిజర్వాయర్ల ఖిల్లాగా మారిన సిద్దిపేట
- సంగారెడ్డి జిల్లాలో బసవేశ్వర, సంగమేశ్వర ఎత్తిపోతలకు శ్రీకారం



**రైతుబంధు ప్రారంభం (2018 మే నుండి 2023 ఆగస్టు వరకు 11 విడతల్లో )**

| జిల్లాపేరు | రైతులు | రూ. కోట్లల్లో |
|---|---|---|
| సిద్దిపేట | 29,33,494 | 3,124.82 కోట్లు |
| మెదక్ | 24,69,637 | 2,027.37 కోట్లు |
| సంగారెడ్డి | 31,95,960 | 3,619.54 కోట్లు |
| మొత్తం | 85,99,091 | 8,771.73 కోట్లు |



**ఉమ్మడి జిల్లాలో రైతుబీమా సాయం**

| జిల్లా పేరు | రైతులు | రూపాయలు |
|---|---|---|
| సిద్దిపేట | 4,752 | రూ.237.60 కోట్లు |
| మెదక్ | 4,734 | రూ. 236.70 కోట్లు |
| సంగారెడ్డి | 6,575 | రూ. 328.75 కోట్లు |
| మొత్తం | 16,061 | రూ. 803. 05 కోట్లు |

# పదేండ్ల పాలనలో వందేండ్ల ప్రగతి

## బీఆర్‌ఎస్ పాలనలో మారిన మెతుకుసీమ రాత

- తండాలు, గ్రామాలు, మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రోడ్ల నిర్మాణం
- కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు, పంచాయతీలు ఏర్పాటు
- చేరువైన పాలన.. వేగంగా పథకాలు, కార్యక్రమాల అమలు
- చక్కటి ప్రభుత్వ భవనాల నిర్మాణం
- జిల్లాకో మెడికల్ కళాశాల.. కార్పొరేట్ స్థాయిలో దవాఖానలు
- ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు
- 24గంటల కరెంట్ సరఫరాతో పవర్ హాలిడేలు, క్రాప్ హాలిడేలు బంద్
- 11 విడతల్లో అందిన రైతుబంధు సాయం
- రైతుబీమాతో ఏర్పడిన ధీమా
- ఇవన్నీ ప్రజల ముందు సజీవ సాక్ష్యాలు

**సమైక్య రాష్ట్రంలో బోసిపోయిన చెరువులు,** వాగులు.. కరెంట్ కష్టాలు.. ఎండిన పంటలు.. కరువు కాటకాలు..వలసలు.. రైతు ఆత్మహత్యలు.. సాగు,తాగునీటి కష్టాలు.. అధ్వాన రోడ్లు.. అంతంతమాత్రంగానే సంక్షేమం.. నిత్యం ఆందోళనలతో సతమతమైన మెతుకుసీమలో పదేండ్ల బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగంగా చెప్పవచ్చు. కేసీఆర్ సర్కారులో ఉమ్మడి మెదక్ జిల్లా రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. గడిచిన పదేండ్లలో జిల్లాలో వందేండ్ల అభివృద్ధి జరిగింది. ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందాయి. గోదావరి జలాలు వచ్చాయి. చెక్‌డ్యామ్‌లు, రిజర్వాయర్లు నిర్మాణమయ్యాయి. ఎత్తిపోతల పథకాలకు శ్రీకారం చుట్టారు. రైలు తెచ్చారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరందించారు. విద్యుత్ ఉత్పత్తిని పెంచి, పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేశారు. నాణ్యమైన కరెంట్ సరఫరా చేసి ఇన్వర్టర్లు, కన్వర్టర్లు, జనరేటర్ల అవసరం లేకుండా చేశారు. అన్నిరంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేసి, క్రాప్ హాలిడేలు, పవర్ హాలిడేలు లేకుండా చూశారు. గ్రామాలు, మండలాలు, జిల్లా కేంద్రాలను అనుసంధానం చేస్తూ పెద్దఎత్తున రహదారులు, బ్రిడ్జిలు నిర్మించారు. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్‌లు, మండలాలు, జీపీలు ఏర్పాటు చేసి ప్రజల వద్దకు పాలన చేరువ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో నూతన కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశారు. సిద్దిపేటలో ఐటీ టవర్ ఏర్పాటు చేశారు. 11 సార్లు రైతుబంధు, రైతుబీమాను అందించారు

– సిద్దిపేట, డిసెంబర్ 24( నమస్తే తెలంగాణ ప్రతినిధి)